క్లుప్తంగా

అభివృద్ధి పనులు ప్రారంభం

ఓబులవారిపల్లె: మండలంలోని మంగళంపల్లె దళితవాడలో దాదాపు ఆరు లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయి కిషోర్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అవసరమైన చోట సిమెంటు రహదారులు వేయించామని, ఇంకా అవసరమైన చోట పనులు చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు పైడి గిరినాయుడు, సుధాకర్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

నీళ్ల బాటిళ్ల వితరణ



నీళ్ల బాటిళ్లను వీరభద్రాలయం చైర్మన్, ఈఓలకు అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

రాయచోటి అర్బన్ : పట్టణంలోని వీరభద్రస్వామి ఆలయానికి 5 వేల వాటర్ బాటిళ్లను లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ సభ్యులు ఆలయ కమిటీ చైర్మన్ విజయమ్మ, ఈఓ రమణారెడ్డిలకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా దాత పేరం ఇరగంరెడ్డి మాట్లాడుతూ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో భక్తుల తాగునీటి అవసరాల కోసం ఉచితంగా అందించామని, ఇవేగాక మరిన్ని సేవా కార్యక్రమాలు చేపతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దశరథరామిరెడ్డి, చాంద్‌బాషా, హరినాథరెడ్డి, మహమ్మద్, హరీష్, ప్రకాష్‌రెడ్డి, రత్నశేఖర్ రెడ్డి, ప్రతాప్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

బియ్యం ప్యాకెట్ల వితరణ

పట్టణంలోని పాత రాయచోటి శివాలయానికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మూడు బియ్యం ప్యాకెట్లను పట్టణానికి చెందిన ఎం.లోకనాథరెడ్డి అందజేశారు.

భక్తులకు అన్నదానం

నందలూరు(రాజంపేట) : మండలంలోని బహుదానది ఒడ్డున హత్యరాలలో వెలసిన కామాక్షి సమేత త్రేతేశ్వరస్వామి దేవాలయం వద్ద భక్తులకు జడ్పీటీసీ గడికోట ఉషారాణి, గడికోట వెంకటసుబ్బారెడ్డి దంపతులు శనివారం పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రోశిరెడ్డి, లేబాక సుబ్బారెడ్డి, రామసుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, గుర్రంపేట వెంకట సుబ్బారెడ్డిలు ముఖ్య అతిథులుగా విచ్చేసి భక్తులకు భోజనాలు వడ్డించారు.

శివపార్వతులకు రుద్రాభిషేకం



గ్రామోత్సవంలో శివపార్వతులు

రామాపురం : మండలంలోని హసనాపురం సమీపంలోని శివాలయంలో శనివారం రాత్రి బెంగళూరుకు చెందిన వేద పండితులు లక్ష్మీకాంత్ ఆధ్వర్యంలో పప్పిరెడ్డి మహేశ్వర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ సత్యమ్మ, వెంకటరెడ్డి దంపతులు రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం శివపార్వతుల గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి స్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఇరుగులమ్మ, చైర్మన్ చిన్నరెడ్డన్న, మాజీ చైర్మన్ చలమారెడ్డి, కంకర యజమానులు నరసింహారెడ్డి, రాజారెడ్డి, హరినాథ్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ ఆంజనేయులు, అజీమ్, పాల్గొన్నారు.

పేదలను ఆదుకోవడంలో ముందుంటాం

రాజంపేట: పేదలను ఆదుకోవడం తాము(మేడాసోదరులు) ముందంజలో ఉంటామని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. రాజంపేటలోని మేడా భవన్‌లో పొత్తపి గ్రామానికి చెందిన నెల్లూరు నరసక్క కుమార్తెకు శనివారం వీల్‌చైర్ వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడా నిర్మాణ సంస్థ ట్రస్ట్ పేరుతో అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు ఒక తాటిపైకి వచ్చి ఫ్యాన్‌కు అత్యధికంగా ఓట్లు వేయించి, గెలిపించేలా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చంద్రశేఖర్, రాజంపేట వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్‌కృష్ణారావు, మాజీ ఎంపీటీసీ పసుపులేటి సుబ్రహ్మణ్యం, జెసీఎస్ కన్వీనర్ వడ్డెరమణ, శివరామరాజు , గడ్డెంసుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రెడ్డిస్వామి తిరునాల



అయ్యవారురెడ్డి స్వామికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

సిద్దవటం: మండలంలోని మూలపల్లి గ్రామం, పెన్నా నది ఒడ్డున వెలసిన అయ్యవారు రెడ్డి స్వామి తిరునాల ఆదివారం ఘనంగా జరిగింది. నిత్యపూజ కోనలో జరిగే మహాశివరాత్రి మహోత్సవాల అనంతరం మరుసటిరోజున నిత్యపూజ స్వామిని దర్శించుకున్న భక్తులు మూలపల్లిలోని అయ్యవారురెడ్డి స్వామిని దర్శించుకున్నారు. భక్తులకు నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు. ఒంటిమిట్ట సీఐ పురుషోత్తం రాజు, సిద్దవటం ఎస్ఐ పెద్ద ఓబన్నల ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

రైతు ముంగిటకే ప్రభుత్వ సేవలు

- రైతు భరోసా కేంద్రం, విలేజ్ క్లీనిక్‌లను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



పాన్నేవాండ్లపల్లె తారురోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



లక్కిరెడ్డిపల్లి : పాఠశాల భవనం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

సంబేపల్లె: జగనన్న ప్రభుత్వం రైతు ముంగిటే సేవలందిస్తోందని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సంబేపల్లె మండలంలోని గురిగింజకుంటలో నూతన వైఎస్సార్ రైతు భరోసా కేంద్రం, విలేజ్ క్లీనిక్ భవనాలను డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నారన్నారు. రైతు భరోసా కేంద్రాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకొని నాణ్యమైన విత్తనాలను, మందులను పొందాలని వారు కోరారు. గ్రామాల్లో వ్యవసాయాధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తున్నామన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోనే గాక, గ్రామంలోన వైద్య సేవలు అందుబాటులో ఉండాలని వైఎస్సార్ విలేజ్ క్లీనిక్‌లను ప్రభుత్వం ఏర్పాటుచేసిందన్నారు. 12 రకాల వైద్య సేవలతో పాటు, 14 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానంతో ఇంటి వద్దకే నాణ్యమైన వైద్యాన్ని ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉదయ్‌కుమార్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఉపేంద్రనాథ్‌రెడ్డి, సర్పంచ్ రఘునాథరెడ్డి, ఎంపీటీసీ శ్రీధర్‌రెడ్డి, జేసీఎస్ కో–కన్వీనర్ అమరనాథ్‌రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, న్యాయవాది రమేష్ రెడ్డి, అన్నా రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ వి.వెంకటరమణారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

రహదారులకు మహర్దశ

సంబేపల్లె : సీఎం జగన్ పాలనలో రహదారులకు మహర్దశ కల్గిందని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రూ.70 లక్షల జీజీఎంపీ నిధులతో సంబేపల్లె సికె రోడ్డు నుంచి పాన్నెళ్లవాండ్లపల్లె వరకు నిర్మించిన తారు రోడ్డు, ముద్దినేనివాండ్లపల్లెలో రూ.18 లక్షల జీజీఎంపీ నిధులతో నిర్మించిన సీసీరోడ్డు, మురుగు కాల్వలను డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఉపేంద్రరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ వెంకట్రామిరెడ్డి, బీసీ నాగరాజు యాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. తొలుత సంబేపల్లెలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రూ. 450 కోట్ల నిధులతో రాయచోటి నుంచి సంబేపల్లె వరకు డబుల్ రోడ్డు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని తెలిపారు. రూ. 16 కోట్లతో పట్టణంలోని ఠాణా నుంచి సుండుపల్లె రహదారి వరకు నాలుగు వరుసల రహదారి, రూ. 70 కోట్లతో నియోజకవర్గ వ్యాప్తంగా సీసీరోడ్లు నిర్మిమంచామన్నారు. రూ. 34 కోట్లతో గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో సీసీ రోడ్లు, తదితర అభివృద్ధి పనులు, పట్టణంలోని మదనపల్లె రహదారి విస్తరణ సుందరంగా తీర్చిదిద్దామని పేర్కొన్నారు. రూ. 7 కోట్లతో గాలివీడులో నాలుగు వరుసల రహదారి సుందరీకరణ, రూ. 2.30 కోట్లతో రామాపురం మండలంలోని సరస్వతీ పల్లె–ఉడుంవారిపల్లె దారిలో వంతెన నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉదయ్‌కుమార్ రెడ్డి, ఆవుల మల్లికార్జునరెడ్డి, వైస్ ఎంపీపీ రవీంద్ర నాయుడు, సర్పంచ్‌లు అలివేలమ్మ, చంద్ర, వివి.ప్రతాప్ రెడ్డి, వసంత శ్రీనివాసులు రెడ్డి, వాసుదేవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సోషియల్ మీడియా సైనికుడిని కోల్పోయాం

గాలివీడు : మలసాని భరత్ మృతితో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషియల్ మీడియా సైనికుడిని కోల్పోయిందని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సోషియల్ మీడియా కన్వీనర్ సజ్జల భార్గవ్ రెడ్డిలు పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ సోషియల్ మీడియా జిల్లా కో కన్వీనర్ మలసాని భరత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఎమ్మెల్యే శనివారం పరామర్శించారు. భరత్ మృతి పట్ల సంతాపం తెలిపి, కుటుంబానికి తోడుగా, అండగా ఉంటామన్నారు. మండల కన్వీనర్ యదుభూషన్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రమేష్‌రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్మా అమరనాథ్‌రెడ్డి, ఎస్‌కే.నిజాముద్దీన్, ప్రవీణ్, మధుసూధన్‌రెడ్డి పాల్గొన్నారు.

గంగమ్మ దేవతకు పూజలు

లక్కిరెడ్డిపల్లి: ప్రజలందరూ చల్లంగా ఉండేలా దీవించమ్మా అంటూ గొల్లపల్లె గంగమ్మ దేవతకు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ,ఎంపీపీ సుదర్శన్ రెడ్డితో కలిసి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతపురం పరిధిలోని గొల్లపల్లెలోని గంగమ్మ తల్లిని ఏటా చెల్లు నారాయణ వంశీయులు సురేంద్ర, రవి, శ్రీనివాసులు, మునీంద్ర పూజలు చేసి దాగిరి(బుట్ట)లో ఉంచి మూసివేస్తారు. మహాశివరాత్రికి నెల ముందు భక్తులకు దర్శనమిచ్చే విధంగా ఏర్పాట్లుచేస్తారు. ఇందులో భాగంగా శనివారం డప్పు వాయిద్యాల వద్ద అమ్మవారి విగ్రహాన్ని ఊరేగింపుగా గంగమ్మ ఆలయంలోకి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, తదితరులు అమ్మవారికి పూజలు చేశారు. మండల ఉపాధ్యక్షుడు సమరసింహారెడ్డి, సర్పంచ్ వెంకటనారాయణ రెడ్డి, గంగమ్మ ఆలయ చైర్మెన్ రెడ్డెయ్య, మాజీ చైర్మెన్ నరసింహారెడ్డి, సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా మల్లేశ్వరస్వామి కల్యాణం



మల్లేశ్వరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి

నందలూరు(రాజంపేట): మండలంలోని యర్రచెరువుపల్లిలో వెలసిన కామాక్షి సమేత మల్లేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం పండితులు వేదమంత్రాలు, భక్తుల శివనామ స్మరణ నడుమ శనివారం అత్యంత ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే మేడా వెంకటమల్లికార్జున రెడ్డి, ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డిలు హాజరుగాకాగా, ఆలయ నిర్వహకులు ఘనంగా స్వాగతం పలికి శాలువా, పూలమాలలతో సత్కరించారు. అనంతరం వారు మల్లేశ్వరస్వామి కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి అన్నదాన వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అన్నం నాగేంద్ర, భువనబోయిన లక్ష్మీనరసయ్య, వేణు, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

భక్తుల కొంగుబంగారం కొండ మల్లేశ్వరస్వామి

- ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి



నగదును అందజేస్తున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి, ఆయన సతీమణి సుచరిత, తదితరులు

ఒంటిమిట్ట: భక్తుల కోర్కెలు తీర్చే కొంగు బంగారం కొండమల్లేశ్వరస్వామి అని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. మండలంలోని గుంటుకాడిపల్లి సమీపంలోని అటవీ ప్రాంతంలో వెలసిన కొండమల్లేశ్వరస్వామి ఆలయాభివృద్ధికి లక్ష రూపాయల సాయాన్ని ఎమ్మెల్యే ఆయన సతీమణి సుచరిత తో కలిసి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంతో మహిమగల దేవుడిని దర్శించుకునేందుకు భక్తులు తరలివస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మేడా మధుసూదన్ రెడ్డి, మేడా విజయభాస్కర్ రెడ్డి, రాజోలు వీరారెడ్డి, రామకోటి రెడ్డి, ఆకెపాటి వేణుగోపాల్‌రెడ్డి, శేఖర్ రెడ్డి, రఘురాంరెడ్డి, గెడ్డం సుబ్బారెడ్డి, శివరాంరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎం చేద్దాం

ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, తదితరులు

చిట్వేలి: ఎన్నికలను సమష్టిగా ఎదుర్కొని మళ్లీ జగనన్నను సీఎం చేద్దామని రైల్వేకోడూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక చౌడవరం రఘురామిరెడ్డి ఎస్టేట్‌లో బూత్ కన్వీనర్లతో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా బూత్ కన్వీనర్లు, గృహ సారథులు ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి జగనన్న సంక్షేమం, అభివృద్ధి గురించి వివరించాలన్నారు. గ్రామస్థాయిలో ఏర్పాటు చేసిన సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు విద్య, వైద్యంలో సంస్కరణల గురించి ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని కోరారు. మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవడానికి రాబోయే 40 రోజులు కష్టపడాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహామండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, మండల కన్వీనర్ చెవ్వ శ్రీనివాసులు రెడ్డి, ఎల్‌వి.మోహన్ రెడ్డి, స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ మలిశెట్టి వెంకటరమణ, లింగం లక్ష్మీకర్, ఎంపీపీ చంద్ర, జేసీఎస్ మండల కన్వీనర్ చెంగల్ రాయులు, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక సౌకర్యాల కల్పనే లక్ష్యం



అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభిస్తున్న కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు: గ్రామాలలో సీసీ రోడ్లు, త్రాగునీటి సౌకర్యం, తదితర మౌలిక సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు శనివారం తెలిపారు. రాఘవరాజుపురంలో రూ.18లక్షలతో నిర్మించిన సీసీరోడ్డు, రూ.5 లక్షలతో అంగన్‌వాడీ భవనాన్ని, ఓబనపల్లెలో రూ.8 లక్షల నిధులతో సీసీరోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా రాఘవరాజుపురంలో ఏ ప్రభుత్వం పట్టించుకోని అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణం తాము పూర్తి చేయడం సంతోషకరంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోనే బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, రమణ, తోట శివసాయి, జెట్పీటీసీ రత్నమ్మ, సుధాకర్‌రాజు, చంద్ర, నాగూల్‌నాయుడు, దనుంజయనాయుడు, ప్రతాప్‌రెడ్డి, నాగేశ్వరరావు, కనుపర్తి ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

సిద్ధులయ్యకు పూజలు

రైల్వేకోడూరు అర్బన్: పట్టణంలోని వీపీఆర్ కండ్రిగ శివాలయంలో సిద్ధులయ్య జాగరణ ఉత్సవాల్లో ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పాల్గొన్నారు. అనంతరం రాఘవరాజుపురంలోని ప్రాచీన శివాలయంలో శనివారం భ్రమరాంబికా, మల్లిఖార్జున స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి జరిగిన అభిషేక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రవిచంద్రారెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, ముప్పాల హేమనవర్మ, రమణ, తోట శివసాయి, రత్నమ్మ, సుధాకర్‌రాజు, మలిశెట్టి వెంకటరమణ, సుదర్శన్‌రాజు, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి

రాజ్యసభసభ్యుడు మేడా రఘునాథరెడ్డి



రాజ్యసభ సభ్యుడు మేడారఘునాథరెడ్డిని సత్కరిస్తున్న రాజంపేట వైఎస్సార్‌సీపీ నేతలు

రాజంపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథ రెడ్డి అన్నారు. శనివారం మేడా బభవన్‌లో పలువురు రాజంపేట నేతలు ఆయనను కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షనేతగా పాదయాత్ర చేసి పేదల కష్టాలు తెలుసుకున్నారన్నారు. నేను విన్నాను..వాటిని తీర్చేందుకు నేనున్నానని అని భరోసా ఇచ్చారన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన మరుక్షణం నుంచి పథకాల ఆచరణపెడుతూ వాటికి కావాల్సిన నిధులు మంజూరు చేస్తూ వచ్చారన్నారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎంపీ పీవీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డిని గెలిపించుకునేందుకు పార్టీ క్యాడర్ సమన్వయంతో సమిష్టిగా కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పీసీ యోగీశ్వరరెడ్డి, మున్సిపాలిటి కో–ఆప్షన్ సభ్యుడు రాముయాదవ్, కౌన్సిలర్ కూండ్ల రమణారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు తాళ్లపాక మధు, ఒంటిమిట్ట కిషోర్‌రెడ్డి, తాళ్లపాక శేఖర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

సీతారాంరెడ్డికి నివాళి

రామాపురం: మండలంలోని ఓబుల్‌రెడ్డిగారిపల్లెకు చెందిన విశ్రాంత వీఆర్‌ఓ సీతారాంరెడ్డి మృతి చెందడంతో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి లక్కిరెడ్డిపల్లె మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి నివాళులర్పించారు. ఆయనతో పాటు మాజీ ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ వెంకటరెడ్డి, రామన్ గంగిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, వెంకటనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేలు చేసిన సీఎంకు అండగా ఉందాం



జగన్‌ను గెలిపించండని అభ్యర్థిస్తున్న నాయకులు

రాజంపేట టౌన్: సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికీ మేలు చేసిన సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి రాబోయే ఎన్నికల్లో అండగా నిలవాలని, వైఎస్సార్ సీపీని గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు ఆకేపాటి అనిల్‌కుమార్‌రెడ్డి, ఏబీ.శివారెడ్డి కోరారు. పట్టణ పరిధిలోని సాతపల్లె, ఎస్వీ.నగర్, ఏబీ.చంద్రారెడ్డినగర్ ప్రాంతాల్లో శనివారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నిపార్టీలు కలిసినా సంక్షేమ పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు పెంచిన జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీలు కుట్రలను ప్రజలు తిప్పి కొట్టాలని కోరారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగనున్న ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ జెనుగు కృష్ణారావుయాదవ్, పాపినేని విశ్వనాథ్‌రెడ్డి, దాసరి పెంచలయ్య, గడికోట సుబ్బారెడ్డి, వీ.ఉదయ్‌శంకర్‌రెడ్డి, దండు గోపి, సత్యాల రామకృష్ణ, బొజ్జా పెంచలయ్య, జీవీ.సుబ్బరాజు, మలిశెట్టి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

జాతరలో మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

- లక్కిరెడ్డిపల్లి సీఐ జీవన్ గంగనాథ్ బాబు



పోలీసులకు సూచనలిస్తున్న లక్కిరెడ్డిపల్లి సీఐ జీవన్ గంగనాథ్ బాబు

లక్కిరెడ్డిపల్లి: ఈ నెల 11, 12వ తేదీలలో జరిగే గంగమ్మ జాతరలో మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని లక్కిరెడ్డిపల్లి సీఐ జీవన్‌గంగనాథ్ బాబు హెచ్చరించారు. లక్కిరెడ్డిపల్లె ఎస్ఐ విష్ణువర్ధన్‌తో కలిసి ఆయన శనివారం మాట్లాడుతూ మొక్కుబడి ఉన్నవారు నిబంధనల మేరకు ఎత్తు తగ్గించి కట్టుకోవాలన్నారు. జాతరలో అశ్లీల నృత్య ప్రదర్శనలు, రికార్డు డ్యాన్సులు, మైకులు, సౌండ్ బాక్స్ ఏర్పాటు చేసి భక్తులను ఇబ్బందులకు గురిచేయరాదన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. 16 సీసీ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఎక్కడికక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని, వాహనదారులు పోలీసులకు సహకరించాలన్నారు. జాయింట్ వీల్ యాజమాన్యం ఫిట్‌నెస్ అనుమతులు తీసుకోవాలని, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. సామాన్య భక్తులకు సులభతరంగా అమ్మవారి దర్శనం కల్పించేందుకు బ్యారికేడ్ల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని చైర్మన్ రెడ్డయ్య, మండల ఉపాధ్యక్షుడు సమరసింహారెడ్డి, రవీంద్రరాజులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాంప్రసాద్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భక్తుల తాగునీటి ఇక్కట్లకు పరిష్కారం

లక్కిరెడ్డిపల్లి: ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, ఎంపీపీ సుదర్శన్ రెడ్డిల సహకారంతో జాతరను విజయవంతం చేస్తామని, దాతల సహకారంతో తాగునీటి సమస్య లేకుండా చూస్తామని గంగమ్మ ఆలయ చైర్మన్ మురికినాటి రెడ్డయ్య, గంగమ్మ ఆలయ ప్రత్యేక అధికారి చమర్తి రవీంద్రరాజు, మండల ఉపాధ్యక్షుడు సమరసింహారెడ్డి, సర్పంచ్ వెంకటనారాయణ రెడ్డి, ఉప సర్పంచ్ రాజబాబులు పేర్కొన్నారు. అమ్మవారి జాతర సందర్భంగా తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు, నీళ్ల బాటిళ్లు, అమ్మవారి మూల విరాట్‌కు పూల అలంకరణ కొరకు సహకరించిన దాతలకు ఆశీర్వప్రసాదాలు అందజేసి దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలువురు రూ. 10 లక్షలు ఖర్చు చేస్తూ ఆలయ అభివృద్ధికి పాటుపడడం అభినందనీయమన్నారు. రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో చైర్మన్ రెడ్డయ్యను దుశ్శాలువతో సత్కరించారు.

పెద్దయ్యస్వామికి ఘనంగా పూజలు



మాలె జాతరలో దేవరెద్దుకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు

చిన్నమండెం: మండలంలోని దేవగుడిపల్లె ప్రజల ఇలవేల్పు చింతలమాలి పెద్దయ్యస్వామి తిరుణాల శనివారం కన్నులపండువగా సాగింది. శుక్రవారం రాత్రి శివుడి(దేవరెద్దు) తోబుట్టువైన సెలగోలమ్మ దేవగుడిపల్లె నుంచి జల్లావాండ్లపల్లెకు చేరుకుంది. అక్కడ పూజల అనంతరం శనివారం తెల్లవారుజామున దేవగుడిపల్లెలోని దేవర ఇంటికి, తర్వాత చేరుకుంది. రవపల్లి మీదుగా చింతోళ్లమాలికి చేరుకోవడంతో తిరుణాల ప్రారంభమైంది. వచ్చిన భక్తులు దేవరెద్దుకు మొక్కులు చెల్లించుకుని పూజలు చేసుకున్నారు. సాయంత్రం జరిగిన బండలాగుడు కార్యక్రమాన్ని భక్తులు వీక్షించారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులకు రాయచోటి అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నదానం చేశారు.

జెర్రి క్షేత్రం కిటకిట



భక్తులకు దర్శమిస్తున్న మల్లిఖార్జునుడు

సంబేపల్లె: జిల్లాలోని ప్రసిద్ధ జెర్రి శైవ క్షేత్రానికి శనివారం భక్తులు పోటెత్తారు. మహా శివరాత్రి రోజున జాగరణ చేసిన భక్తులు ఆలయంలోని కొలనులో స్నానాలు ఆచరిస్తే సర్వ పాపాలు తొలగుతాయని భక్తుల నమ్మకం. శనివారం తెల్లవారుజాము నుంచి అన్నమయ్య జిల్లా నుంచే కాకుండా కడప, చిత్తూరు, జిల్లాలతో పాటు ఇతర జిల్లా ల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. జర్రిలో స్నానాలు చేసి 'హరహర మహాదేవ.. శంభోశంకర' అంటూ మహాదేవుని ఆలయంలోని మూల విరాట్‌ను దర్శించుకుని అభిషేకాలు, అర్చనలు చేశారు.దాతలు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ఏపీఎస్ఆర్‌టీసీ అధికారులు పలు బస్సులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాకారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, చెక్క భజన ఆకట్టుకున్నాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహిద్దాం : డీఎస్పీ చైతన్య

పెనగలూరు(ఓబులవారిపల్లె): గ్రామీణ ప్రాంతాలలో ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించుకోవాలని రాజంపేట డీఎస్పీ చైతన్య అన్నారు. శనివారం రాత్రి సింగనమలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎవరైనా చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు తమ ఓటుహక్కును వినియోగించుకొని ప్రశాంత వాతావరణాన్ని పోలింగ్ కేంద్రంలో కల్పించాలన్నారు. ప్రజలకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అంతకు ముందు పెనగలూరు పోలీస్ స్టేషన్ నుంచి బజారు మీదుగా సిబ్బందితో కలిసి నాకాబందీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట రూరల్ సీఐ మంజునాథ రెడ్డి, టౌన్ సీఐ మద్దయ్య ఆచారి, పెనగలూరు ఎస్ఐ సుబాష్ చంద్రబోస్, బెటాలియన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తరలిన చెరకు బండ్లు



రామాపురం: ఈ నెల 11, 12వ తేదీల్లో జరగనున్ అనంతపురం గంగమ్మ తల్లి జాతర సందర్భంగా చెరుకు బండ్లు భారీగా తరలివెళ్లాయి. కడప జిల్లా మైదుకూరు, ఖాజీపేట, చెన్నూరు తదితర ప్రాంతాల నుండి చెరుకును ట్రాక్టర్ల ద్వారా జాతరకు తీసుకెళ్లారు.